**రాజ్య సభలో అరుణ్ జైట్లీ గారి ప్రసంగం:**

# పాకిస్తాను పార్లమెంటు అఫ్జల్ గురును ఉరితీయడంపై ఆమోదించిన తీర్మానాన్ని ఖండించమని డిమాండు

**ప్రతిపక్ష నాయకులు (శ్రీ అరుణ్ జైట్లీ గారు):** సర్, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు నా కృతజ్ఞతలు. నిన్న భారత దేశ దృక్పథంలో ఒక పెద్ద సంఘటన జరిగింది, అది భారత పార్లమెంటుపై దాడికి శిక్షగా ఒకరిని ఉరితీసిన సంఘటనను ఖండిస్తూ పాకిస్తాను పార్లమెంటు తీర్మానం చేయడం. ఇది భారత అంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవడమే కాకుండా, పాకిస్తాను మొత్తం రాజకీయ బలగం నుండి వచ్చే అధికారిక ప్రకటన. ఇప్పటివరకు దేశం ఎవరి నియంత్రణలో ఉన్నది, సైన్యమా, ఐ.ఎస్.ఐ. యా, పౌర ప్రభుత్వమా, లేక ప్రభుత్వం బయట వారా అని ఆశ్చర్యపోయే వారం. కానీ నిన్నటి ఈ తీర్మానం తరువాత వాటిల్లో ఏ తారతమ్యమూ లేదని తేలిపోయింది. భారత దేశంలో జరిగిన ఉగ్రవాద చర్యల్లో అతి తీవ్రమైన చర్యకు ఇది అధికారికముగా ఆమోద ముద్ర వేయడమే.

ఇప్పటివరకు మనము ఆరోపించాము, భారత పార్లమెంటుపై దాడికి ప్రణాళిక సరిహద్దుకు మరోవైపున జరిగిందని సాక్ష్యాలు కూడా దొరికాయి, కానీ నిన్నటి ఈ తీర్మానం మన భయాలు నిజాలని, ఆ దేశ మొత్తం రాజకీయ సముదాయం ఏకపక్షంగా ఆ దాడిని తప్పుకాదని చెబుతున్నది, అదీ దానికి పాల్పడిన వ్యక్తిని చట్టపరంగా విచారించి శిక్షించడాన్ని ఖండించడం ద్వారా. సర్, భారత సైనికులను శిరస్ఛేదనం చేయడం, హైదరాబాదులో పేలుళ్లు, శ్రీనగర్ లో సి.ఆర్.పి.ఎఫ్. బృందంపై దాడి ఆ క్రమంలో చివరగా ఇది వచ్చింది. ఇది ఈ విషయములో పాకిస్తాను యొక్క దృక్పదాన్ని స్పష్టం చేస్తున్నది. ఇప్పుడు ప్రభుత్వం పాకిస్తానుతో ఎలా వ్యవహరించాలి అన్న విషయంపై తీవ్రంగా ఆలోచించాలి. గతంలో మన ప్రధాన మంత్రి చాలా దయతో నేను అవసరమైతే ఇంకా ఒక మైలు ముందుకు వెళ్ళడానికి సిద్ధమే అన్నారు.

వరుసగా వచ్చిన ఈ ప్రేరేపణల తరువాత, నేను అతనిని కోరదలిచింది ఏమిటంటే, మైలు సంగతి వదిలేయండి, ఒక గజం కూడా ముందుకు వెళ్ళే ఆలోచన పనికిరాదు. పాకిస్తాను దీనికి తగదు. ఈ తీర్మానం ఎప్పటివరకయితే ఉంటుందో అప్పటివరకు, పాకిస్తానుతో చర్చలు అనేవి మనము పాకిస్తాను ఉగ్రవాదులకు మద్ధతు పలకడాన్ని సమర్థిస్తున్నట్టు ఉంటుంది గనుక, వారితో ఎటువంటి చర్చనైనా మనము తలపెట్టరాదు. అందువలన, మన ప్రధాని ఒక మైలు ముందుకు పోవడం కాదు, కానీ పాకిస్తాను రెండు మైళ్ళు ముందుకు నడిచిరావాలి. ఇటువంటి తీర్మానాల తరువాత ఇప్పుడు మనము సంబంధాలను సరళీకృతం చేయాలంటే అది వీలుకాని పని. సర్, ఇది మన దేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన పరిస్థితుల నేపథ్యంలో వస్తున్నది, అది మాలే కానివ్వండి, రోమ్ కానివ్వండి, ఇస్లామాబాద్ కానివ్వండి.

మనము మన విదేశాంగ విధానం గురించి గంభీరంగా చర్చించాలి, అది మనలను ఎక్కడికి తీసుకేలుతున్నది, భారత దేశాన్ని ఈ విధంగా అంతర్జాతీయంగా బంతాట ఆడుకోనగలిగితే, మనము మన విదేశాంగ విధానంను నిర్వహిస్తున్న పద్ధతిలో చాలా పెద్ద లోపమే ఉన్నది. అందువలన, ప్రధాన మంత్రిగారు, విదేశాంగ శాఖా మంత్రిగారు సభలో ఉండేట్టు చూసి, ఈ విషయంపై పూర్తిగా చర్చించడానికి ఒక తేదీని నిర్ణయించండి.

***